క్లుప్తంగా

చేబ్రోలు - దూబచర్ల రహదారి పనుల ప్రారంభం



చేబ్రోలు -దూబచర్ల రహదారి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: చేబ్రోలు నుంచి దూబచర్ల వరకు ఆర్అండ్బీ రహదారిని రూ.3.50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు సలహా మండలి జిల్లా చైర్మన్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సర్పంచులు చాంబర్ మండల అధ్యక్షుడు పుత్సకాయల విష్ణుమూర్తి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

పార్టీ విజయంలో యువజన విభాగం కీలకం కావాలి



ఎంపీ శ్రీధర్ను కలిసిన వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు

దెందులూరు: వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయంలో యువజన విభాగం నాయకులు అన్ని స్థాయిల్లో సేవలందించాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. గురువారం ఎంపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు, శివ కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థితో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి పార్టీలోని అన్ని విభాగాలతో పాటు యువజన విభాగ నాయకులు విశిష్టమైన సేవలందించి వారి విజయానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.

పారిశుధ్య కార్మికులకు సత్కారం



పారిశుధ్య కార్మికులను సత్కరించిన సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, ఏనుగు రామాంజనేయులు

దెందులూరు: గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా విశేష సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగు రామాంజనేయులు, ఎంపీటీసీలు సువ్వా ప్రభుదాసు, ఏనుగు అంజలి ప్రసాద్ అన్నారు. శుక్రవారం గోపన్నపాలెం సచివాలయంలో గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు పారిశుధ్య కార్మికులను పంచాయతీ తరపున ఘనంగా సన్మానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పసుమర్తి శ్రీనివాస్, మొర్ల సుబ్బారావు, వీరంకి సత్యనారాయణ, నార్లపద్దయ్య, వీఆర్వో మార్గాని రామారావు ఉన్నారు.

అవార్డులు పొందిన సర్వేయర్లకు సన్మానం



అవార్డులు పొందిన ఐదుగురు సర్వేయర్లను దెందులూరులో సత్కరిస్తున్న అధికారులు

దెందులూరు: అంకితభావం ఏ రంగంలోనైనా గుర్తింపు తీసుకువస్తుందని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే టీబీఎస్వీ రమణారావు అన్నారు. శుక్రవారం దెందులూరు మండలంలో అవార్డులు పొందిన గ్రామ సర్వేయర్లు ఎం. నాగరాజు, వీ. వీర్రాజు, ఏ.ఫణిరాజు, ఎం.దీపక్ కుమార్, డీ.మేఘమాలకు ప్రశంసాపత్రం అందజేశారు. తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య వారిని అభినందించి ఘనంగా సత్కరించారు.

పరిశుద్ధ నిత్యసహాయమాత మహోత్సవాల్లో ప్రార్థనలు



పోతునూరు ఆర్సీఎం చర్చిలో దివ్యపూజాబలి అర్పిస్తున్న ఫాదర్ మోజెస్, ఫాదర్ దేవిడ్

దెందులూరు: పోతునూరు ఆర్సీఎం చర్చిలో పరిశుద్ధ నిత్య సహాయమాత మహోత్సవాలు శుక్రవారం ఫాదర్ పరిసే డేవిడ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. దెందులూరు, భీమడోలు, ఏలూరు మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఉత్సవాల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు. వేగవరం ఫాదర్ మోజెస్, ఫాదర్ డేవిడ్ దివ్యపూజాబలి అర్పించారు.

వైభవంగా గణతంత్ర వేడుకలు



పెదపాడు: సత్యవోలులో జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి తదితరులు



గణపవరం: బువ్వనపల్లిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



భీమడోలు: జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీడీవో పద్మావతిదేవి, ఎంపీపీ కనమాల రామయ్య



ఉంగుటూరు: డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరరావు

- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- జాతీయ నాయకులకు ఘన నివాళి

ఉంగుటూరు: 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వాడవాడలా మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండా వేసి జాతీయ సమైక్యతా నినాదాన్ని చాటారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రేమాన్విత, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఆయా కార్యాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నారాయణపురం ఎస్ఎఎస్ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరావు జెండాను ఎగురు వేశారు. ప్రతిభగల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మహాత్మాగాంధీ జూనియర్ కళాశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు జెండాను ఎగురువేశారు. కైకరం జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్ ఎం శ్రీనివాసరావు జాతీయజెండాను ఎగురవేశారు. కరాటేలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారిణులను అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు. ఉంగుటూరు పంచాయతీ ఆఫీసు వద్ద, పాఠశాలల వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో సర్పంచి బండారు సింధు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

గణపవరం: రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా బువ్వనపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గాంధీ, అంబేడ్కర్ తదితరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ కోడే కాశి, మండల ఉపాధ్యక్షుడు సమయం వీరరాఘవులు, సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, ఉపసర్పంచ్ వెల్లంకి నరేష్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సంకు సత్యకుమార్, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను, మండల సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్చారావు, వైఎస్సార్ సీపీ స్టేట్ యూత్ కన్వీనర్ సంకు నాగేశు పాల్గొన్నారు.



ఉంగుటూరు: జాతీయజెండాను ఎగురవేస్తున్న తహసీల్దారు వెంకటరమణ

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

భీమడోలు: భీమడోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ కనమాల రామయ్య మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తితో ప్రతి ఒక్కరం పని చేయాలని కోరారు. భీమడోలు శాఖా గ్రంథాలయం, గ్రామ పంచాయతీ, ప్రాథమిక పాఠశాలల్లో సర్పంచ్ పాము సునీతామాన్సింగ్ జెండాను ఎగురవేసారు. భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, హెచ్ఎం బి.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగుర వేసారు. భీమడోలులో తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ జెండాను ఎగుర వేసారు. భీమడోలు గాంధీ బొమ్మ సెంటర్లో మండల పార్టీ అధ్యక్షుడు యర్రంశెట్టి ఏడుకొండలు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేసారు. పూళ్ల పంచాయతీ శివారు ఎంఎం పురం ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పెదమల్లు సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభ్యసనా సామగ్రి అందించారు. ఈ కార్యక్రమాల్లో డైమండ్ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు తుమ్మల ఉమామహేశ్వరరావు, హెచ్ఎంలు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.



దెందులూరు: జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ నాంచారయ్య

దెందులూరు మండలంలో..

దెందులూరు: స్థానిక ప్రభుత్వ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో పీ.శ్రీలత, పోలీస్స్టేషన్లో ఎస్సై కే.స్వామి, గోపన్నపాలెం వ్యాయామ విద్యా కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నత్తానియేలు జాతీయ పతాకాలు ఎగురవేశారు. గోపన్నపాలెం ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎం.మనోహర్, కొవ్వలి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శర్మ, దెందులూరు బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీదేవి, దెందులూరు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రామశర్మ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ కేవీఎస్వీ ప్రసాద్, నర్సింగ్ కళాశాలలో కరస్పాండెంట్ నూకరాజు, సోమవరప్పాడు బీఈడీ కళాశాలలో కరస్పాండెంట్ ఫాదర్ పీ.బాల, జోగన్నపాలెం మౌలానా ఇంటర్ కళాశాలలో ప్రిన్సిపల్ వలీవుల్లా జాతీయ పతాకాలు ఎగురవేశారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పిప్పరలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఇందుకూరి



భీమడోలు: మాట్లాడుతున్న తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ

మహనీయుల త్యాగ ఫలం స్వాతంత్య్రం

పెదపాడు: మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆయన సత్యవోలులో శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, అక్కినేని గోపి, అక్కినేని రాజశేఖర్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, తేరా ఆనంద్, కత్తుల రవికుమార్, వైకుంఠపు ధనంజయ్, సొంగల మహేశ్వరరావు, పెంకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెదపాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జే తేజేరతన్, పెదపాడు పోలీసు స్టేషన్ వద్ద ఎస్సై ఐసీడీఎస్ వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తోటగూడెంలో పంచాయతీ కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు ఎగురువేసారు. ఈకార్యక్రమంలో విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించడం మన బాధ్యత

గణపవరం: రాజ్యాంగాన్ని గౌరవించడం మనందరి బాధ్యత అని, రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ ఇందుకూరి రామకృష్ణంరాజు అన్నారు. శుక్రవారం గణపవరం మండలం పిప్పర శాఖా గ్రంథాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకలలో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన దాతలు సమకూర్చిన పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకరబేబీ, ఉప సర్పంచ్ మంతెన మాధవి, వైఎస్సార్ టీఫ్ అధ్యక్షుడు కాకర శ్యాంసన్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఐఎస్రాజు, ప్రముఖ చిత్రకారుడు బత్తుల రాజు, గ్రంథాలయాధికారి పి.రంగారావు పాల్గొన్నారు. గణపవరం మండల కార్యాలయంలో ఎంపీడీవో జ్యోతిర్మయి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పమ్మి లక్ష్మి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మూర అలంకారం, సచివాలయం-1 వద్ద మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, సీఐ కార్యాలయం వద్ద సీఐ సుభాష్, పోలీస్స్టేషన్ వద్ద ఎస్సై వెంకటేశ్వరరావు, డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ నిర్మలకుమారి, వర్తక సంఘ భవనం వద్ద వర్తక సంఘం అధ్యక్షుడు ఆర్వీఎస్ రాజు లయన్స్ క్లబ్ భవనం వద్ద క్లబ్ అధ్యక్షుడు రావూరి నాగరాజు జాతీయ పతాకావిష్కరణ చేశారు.

నవరత్న పథకాలతో పేదలకు ఎంతో మేలు

పెదపాడు: 'నేను మీకు మేలు చేస్తేనే ఓటు వేయండని అడిగే దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి' అని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలంలోని నాయుడుగూడెం నుంచి ప్రజా ఆశీర్వాదయాత్రను జెడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పాదయాత్ర చేస్తూ సత్యవోలులోని వైఎస్సార్ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టి అమలు చేసిన నవరత్న పథకాలతో పేదలకు ఎంతో మేలు చేకూరిందని అన్నారు. 175 శాసనసభ స్థానాల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించాలని సీఎం జగన్ లక్ష్యంగా నిర్దేశించారని ఆ దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. మరలా మాయ మాటలు చెప్పేందుకు ప్రతిపక్ష నాయకులు ప్రజల ముందుకు వస్తారని అలాంటి వారిని నమ్మవద్దన్నారు. ఏలూరు పార్లమెంటు సమన్వయ కర్త కారుమూరి సునీల్కుమార్ యాదవ్, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, మేయర్ నూర్జహాన్ పెదబాబు, చింతలపూడి నియోజకవర్గ సమన్వయ కర్త విజయరాజు, ఏలూరు జెడ్పీటీసీ మండల సరస్వతి కొండలరావు, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయబాబు, వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవకుమార్, సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, బీసీ సెల్ అధ్యక్షుడు, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తేరా ఆనంద్, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, గొట్టాపు నర్సింహరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ ఎంపీటీసీ కర్రె మరియమ్మ, సర్పంచ్ సిద్దాబత్తిన జోజమ్మ, విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, వర్రి లక్ష్మీ దుర్గ సీనియర్ నాయకుడు గారపాటి భాస్కరరావు, అక్కినేని లక్ష్మీ నారాయణ, ఏలూరు ఎంపీపీ పెనుమత్స శ్రీనివాస రాజు, గుణుపూరు మహేష్, వట్రపు కోటిరెడ్డి, కొత్తూరు విమలారావు, సంబంగి శ్రావణ్ కుమార్, వైకుంఠపు ధనంజయ్ పాల్గొన్నారు.



సత్యవోలులో పాదయాత్రగా వెళ్తున్న ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

విజయమే లక్ష్యంగా కృషి చేయాలి

నిడమర్రు(గణపవరం): రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే మనందరి లక్ష్యం కావాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిడమర్రు మండల వైఎస్సార్ సీపీ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ 175 స్థానాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని, దీన్ని నిజం చేయడానికి ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపుఇచ్చారు. మన ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ, వర్గ, కుల, మత బేధాలులేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేశామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ కోడే కాశీ, వైఎస్సార్ సీపీ స్టేట్ యూత్ అధ్యక్షుడు సంకు నాగేషు, మండల ఉపాధ్యక్షుడు సమయం వీర రాఘవులు, మండల గృహసారథుల కన్వీనర్ నౌడు అచ్యుతరావు, మైనార్టీ సంక్షేమ సంఘం చైర్మన్ కామిల్ జమా, మండల గ్రామాల పార్టీ కార్యవర్గ సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగనన్న సభను విజయవంతం చేయాలి

భీమడోలు: దెందులూరులో ఫిబ్రవరి 1న నిర్వహించనున్న సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సూచించారు. భీమడోలు, గుండుగొలను, ఆగడాలలంకలో శుక్రవారం రాత్రి వైఎస్సార్ సీపీ శ్రేణుల ఆత్మీయ సమ్మేళన సమావేశాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ ఎమ్మెల్యే వాసుబాబు వైఎస్సార్ శ్రేణులకు దిశానిర్ధేశం చేసారు. సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని, ఇదే వైఎస్సార్ సీపీ శ్రేణులకు కొండంత బలాన్ని నింపుతుందన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులంతా సంఘటితంగా కృషి చేసి ఎన్నికల్లో జగనన్నను సీఎం చేసేందుకు సైనికుల్లా పని చేయాలన్నారు. ఎంపీపీ కనుమల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, జగన్ సేవాదళ్ నియోజకవర్గ కన్వీనర్ తుమ్మగుంట రంగ, మండల సాగు సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, జిల్లా వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి చిలువూరి సత్యనారాయణరాజు, కార్పొరేషన్ డైరెక్టర్ భలే నాగలక్ష్మి, సర్పంచులు పాము సునీత, భలే రాంబాబు, వెజ్జు బాలాజీ, దండు శ్రీనివాసవర్మ, ఎంపీటీసీలు ఇంజేటి జూనియర్, ఆల్తి గోపి, విజయభాను, రామలింగరాజు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు గోలి సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, రామిశెట్టి శ్రీను, చెరుకూరి ఛధు, జిల్లా ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ ఆల్తి శ్రీనివాసరావు, నాయకులు గుడివాడ సీతారామాంజనేయులు, ఏపూరి రాంబాబు, అభిమాన్య, ఓరా జయరాజ్, గొటికల మురళీ, ఓరా జయరాజ్, వేముల రామరాజు, సుబ్బరాజు, సవలం నాని, సైదు గోపాల కృష్ణ, నల్ల శంకర్, నల్ల శ్రీను పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు



గుండుగొలనులో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

వేంకటేశ్వరస్వామి వైభవోత్సవానికి ఏర్పాట్లు

నిడమర్రు: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం వేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు (నిత్య కైంకర్యములు) మండలపర్రులో నిర్వహిస్తున్నట్లు బోర్డు సభ్యుడు గాదిరాజు వెంకట సుబ్బరాజు తెలిపారు. టీటీడీ నుంచి తీసుకువచ్చిన స్వామి వారి ప్రతిరూపాలకు టీటీడీ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీటీడీ దేవస్థానంలో నిత్యం నిర్వహించే పూజలు ఉంటాయన్నారు. ఉదయం 7గంటలకు సుప్రభాత సేవ. 7.30 గంటలకు తోమాల, కొలువు సహస్రనామార్చన, 10 గంటలకు స్నాపనం, తిరుమంజనసేవ, ఉస్తవర్ల సమర్పణ, 12.30 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ బ్రహ్మశ్రీ అకెళ్ల విభీషణశర్మ ఉపన్యాసం, 2నుంచి దాససాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి బ్రహ్మశ్రీ పగడాల అనందతీర్థాచార్యులు ఉపన్యాసం ఉంటుంది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు 6 గంటల నుంచి స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు పెదబాబు తెలిపారు. 10 వేల మంది స్వామి వారి పూజల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పూజల్లో ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొంటారని తెలిపారు. ఏర్పాట్లను పెదబాబు శుక్రవారం పరిశీలించారు. గణపవరం వైఎస్సార్ సీపీ బాధ్యుడు పుప్పాల చినబాబు, ఆక్వా పారిశ్రామిక వేత్త కాకర్ల శ్రీను, గణపవరం కన్వీనర్ దండు రాము తదితరులున్నారు.



వైభవోత్సవానికి ఏర్పాట్లు పరిశీలిస్తున్న టీటీడీ బోర్డు సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

దెందులూరు: ప్రతి గ్రామ శివారు ప్రాంత అభివృద్ధి, స్వయం ఉపాధి, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, ఎంపీడీఓ పీ.శ్రీలత అన్నారు. శుక్రవారం పెరుగ్గూడెం సచివాలయంలో సర్పంచ్ యలమర్తి రేవతి రామకృష్ణ అధ్యక్షతన వికసిత్ భారత్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ఆయా శాఖల అభివృద్ధి పనులు వివరించారు.

28, 29 తేదీల్లో అండర్ 19 హ్యాండ్బాల్ పోటీలు

ఉంగుటూరు: ఈనెల 28, 29 తేదీల్లో అంతర్ జిల్లాల అండర్ 19 హ్యాండ్బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆర్గనైజింగు కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. 45వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలురు నారాయణపురంలో నిర్వహిస్తున్నట్లు సత్యనారాయణ వెల్లడించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు వస్తారని చెప్పారు.

ఏఎస్ఆర్ వాకర్స్ పాలకవర్గం ఎన్నిక

ఏలూరు రూరల్: అల్లూరి సీతారామరాజు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. వాకర్స్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ వై.సత్యనారాయణ, రీజనల్ కౌన్సిలర్ కె.నరసింహమూర్తి ఎన్నికైన అధ్యక్షుడు ఎంఎస్ అక్బర్, కార్యదర్శి ప్రత్తిపాటి నాగవిఘ్నేశ్వరరావు, కోశాధికారి విశ్వనాథ మాధవరావు, మహిళల అసోసియేషన్ అధ్యక్షురాలు కర్రి అరుణ, కార్యదర్శి మేరీ మాణిక్యం, కోశాధికారి రామ్ సత్యవతి, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత వాకర్స్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ నెల 28న వాకర్స్ కోసం స్టేడియంలో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఎన్ జగదీశన్, ఎస్కే సత్తార్, కె.సాంబశివరావు పాల్గొన్నారు.

కేంద్రం విధానాలకు వ్యతిరేకంగా నిరసన

ఏలూరు (టూటౌన్): గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా,కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం ఏలూరులో రైతులు, కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాక్టర్లు, బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. రైతాంగాన్ని రక్షించాలి, దేశాన్ని కాపాడాలంటూ నినదించారు. పాత బస్టాండ్ సెంటర్ నుంచి జిల్లా పరిషత్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ రైతు సంఘాల నాయకులు కె.శ్రీనివాస్, పి.సోమశేఖర్, ధర్మల సురేష్, బండి వెంకటేశ్వరరావు, ఎ.రవి, డీఎన్వీడీ ప్రసాద్, బద్దా వెంకట్రావు, కె.కృష్ణమాచార్యులు, ఎస్కే బాషా తదితరులు మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోదీ ప్రభుత్వం లిఖిత పూర్వకంగా రైతాంగానికి ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయకుండా మోసగించిందని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరలు ప్రకటించి అమలు చేయాలని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలని కోరారు. కేరళ తరహాలో రుణ విమోచన చట్టం తేవాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకంలో ఏడాదికి 200 రోజులు పనులు కల్పించి రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రానున్న ఎన్నికల్లో కార్మిక, కర్షక ఐక్యతతో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. రైతు, కార్మిక సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

వడ్డీ లేని రుణాలివ్వడం శుభపరిణామం

ఏలూరు (ఆర్ఆర్పేట): ప్రజలకు వడ్డీ రహిత రుణాలు ఇవ్వడానికి ఖిద్మత్ సొసైటీ ముందుకు రావడం శుభ పరిణామమని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. స్థానిక తంగెళ్లమూడి ఎస్ఎస్వీఎల్ ప్లాజాలో ఖిద్మత్ మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నూతన శాఖను శుక్రవారం నాని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. తంగెళ్లమూడి నేహర్ మసీదులో ఏర్పాటుచేసిన సభలో నాని మాట్లాడారు. జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ రఫీఖ్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ సొసైటీలో ఖాతా తెరిచి మూడు నెలలు అనంతరం రుణాలు పొందవచ్చన్నారు. సొసైటీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఎండీ నయాముల్లా, మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ బాజీద్, డైరెక్టర్స్ ఎండీ మునవర్ పాల్గొన్నారు.